

కూకట్‌పల్లి షిర్డీసాయిబాబా విగ్రహానికి అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

షిర్డీసాయినాథునికి ప్రత్యేక పూజలు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి షిర్డీసాయిబాబా దేవాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో ఉన్న షిర్డీ సాయిబాబా ఆలయంలో సాయినాథుడికి అభిషేకం నిర్వహించారు. దేవాలయ అర్చకుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్ఎస్ నాయకులు సంతోష్, ప్రభాకర్, విష్ణు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం

ఫతేనగర్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): ఆలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. శనివారం ఫతేనగర్ డివిజన్ ప్రభాకర్‌రెడ్డినగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం రూ. 50 వేల విరాళాన్ని బాలానగర్ పార్టీ కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొండకింది పుష్పారెడ్డి, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు, లక్ష్మయ్య, యుగంధర్, ఉదయ్‌కిరణ్, శివచౌదరీ, రాజ్‌పటేల్ పాల్గొన్నారు.

ట్రేడ్‌లైసెన్స్ నుంచి మినహాయింపు ఇవ్వండి

- ప్రశాంత్‌నగర్ పారిశ్రామికవాసుల వినతి

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): గత 30 ఏళ్లుగా చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకుని ఇక్కడే జీవనం గడుపుతున్నాం. ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నాం.. ఎంఎస్ఎంఈ సర్టిఫికెట్‌లు తీసుకున్నాం.. అయినా మళ్లీ ట్రేడ్‌లైసెన్స్ తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులు నోటీసులు జారీచేయడంపై కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్ పారిశ్రామికవాడకు చెందిన పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కూకట్‌పల్లి జీహెచ్ఎంసీ అధికారులు ప్రశాంత్‌నగర్‌లోని పలు పరిశ్రమలకు ట్రేడ్‌లైసెన్స్ తీసుకోవాలని నోటీసులు ఇచ్చారు. కూకట్‌పల్లి, బాలానగర్, ఫతేనగర్ శోభనకాలనీలో 40 ఏళ్లుగా నడుస్తున్న పరిశ్రమలు ఇప్పుడు అంతంత మాత్రంగానే నడుస్తున్నాయని యజమానులు చెబుతున్నారు. ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న తమకు ట్రేడ్‌లైసెన్స్ నుంచి మినహాయింపు ఇవ్వాలని వారు అధికారులను కోరుతున్నారు.



ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్ పనులను పరిశీలిస్తున్న సందీప్ కుమార్ సుల్తానియా, సీఎండీలు

తుదిదశకు ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్ పనులు

- ఫిబ్రవరి చివరినాటికి ప్రారంభించేలా చర్యలు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో భారీగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ నేపథ్యంలో బౌరంపేటలో రూ. 220 కోట్లతో నిర్మిస్తున్న 220/132/33 కేవీ ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్ పనులు తుదిదశకు చేరాయి. సబ్‌స్టేషన్, విద్యుత్‌లైన్ల కోసం చేపట్టిన మోనోపోల్స్ నిర్మాణ పనులను ఇంధన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, టీజీట్రాన్స్‌కో సీఎండీ కృష్ణభాస్కర్, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ, టీజీట్రాన్స్‌కో జేఎండీ శ్రీనివాస్‌లతో కలిసి శనివారం పరిశీలించారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ అవసరాల నేపథ్యంలో ఫిబ్రవరి చివరి నాటికి నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ఉన్నతాధికారులను సుల్తానియా ఆదేశించారు. నర్సాపూర్ నుంచి బౌరంపేట టీజీట్రాన్స్‌కోకు అనుసంధానిత 220 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్లతో సబ్‌స్టేషన్, మోనోపోల్స్ నిర్మాణ పనులు తుదిదశకు చేరాయని ఈ నెల చివర్లో సబ్‌స్టేషన్ చార్జిచేసే దిశగా చర్యలు తీసుకుంటునట్లు తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆదేశాలతో సబ్‌స్టేషన్ పురోగతిని నిరంతరం పర్యవేక్షించడంతో పాటు ఈ నెల చివర్లో సబ్‌స్టేషన్ అందుబాటులోకి తెచ్చేదిశగా చర్యలు చేపట్టారు. సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలో ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ సామర్థ్యం పెరగనుంది. ఓఆర్ఆర్ నుంచి సబ్‌స్టేషన్ వరకు 42 కిలోమీటర్లు ఓవర్‌హెడ్ విద్యుత్‌లైన్లు వేస్తున్నారు.

తీరనున్న ఓవర్‌లోడ్ సమస్యలు...

వేసవిలో సాధారణం కంటే 25-30 శాతం విద్యుత్ డిమాండ్ అధికంగా నమోదవుతుంటుంది. మేడ్చల్, బౌరంపేట, పటాన్‌చెరు, అమీన్‌పూర్, ఆర్సీపురం, కూకట్‌పల్లి, బాచుపల్లి, నిజాంపేట్, మయూరినగర్, ప్రగతి నగర్, మియాపూర్, అశోక్‌నగర్ ప్రాంతాల్లో కొన్నేళ్లుగా విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగింది. గతేడాది భారీ విద్యుత్ డిమాండ్ పెరుగుదలతో ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ విద్యుత్‌లైన్లు, సబ్‌స్టేషన్లపై ఓవర్‌లోడ్ సమస్యలు తలెత్తాయి. గతేడాది సమ్మర్‌లో పెరిగిన డిమాండ్‌తో ఆర్సీపురం, మియాపూర్, పటాన్‌చెరు, బొల్లారం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తాయి. కొత్తగా నిర్మిస్తున్న ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్ అందుబాటులోకి వస్తే సమ్మర్‌లో విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా ఇబ్బందులుండవని ఉన్నతాధికారులు చెబుతున్నారు.



లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, సీనియర్ నాయకుడు వెంకటేశ్వరరావు

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

హైదర్‌నగర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి వివేక్‌నగర్‌లో నివాసం ఉండే గైక్వాడ్ లక్ష్మణ్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఆస్పత్రి బిల్లుల కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. అతనికి మంజూరైన 1.25 లక్షల చెక్కును శనివారం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, సీనియర్ నాయకుడు వెంకటేశ్వరరావు చేతుల మీదుగా లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ లక్ష్మయ్య, శివచౌదరి, రమణ, సంధ్య పాల్గొన్నారు.

పటేల్‌కుంట పార్కులో అభివృద్ధి పనుల పరిశీలన

హైదర్‌నగర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ పటేల్‌కుంట పార్కులో జరిగే అభివృద్ధి పనుల్లో భాగంగా శనివారం పార్కులో నీటి వసతి కోసం వేస్తున్న బోర్ పనులను కార్పొరేటర్ రోజాదేవి పరిశీలించారు. పనులు వేగంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



బోర్ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్

రేషన్ కార్డుల కోసం క్యూ

బాలానగర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ సివిల్ సప్లై కార్యాలయానికి దరఖాస్తుదారులు క్యూ కడుతున్నారు. ప్రభుత్వం రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రకటన విడుదల చేసిన నేపథ్యంలో రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎగబడుతున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కార్డుల కోసం కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగినా.. పేదలకు ఎలాంటి కార్డులను జారీ చేయక పోగా ఆ ప్రక్రియనే పూర్తిగా నిలిపివేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్త కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటన చేస్తూ కార్డులో మార్పు చేర్పులకు అవకాశం కల్పించడంతో ప్రజలు ఈ సేవా కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. మీసేవలో దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన అనంతరం దరఖాస్తును ఫిరోజ్‌గూడాలో ఉన్న సివిల్ సప్లై కార్యాలయంలో ముట్టజెప్పేందుకు తరలివస్తున్నారు. మీసేవ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని సివిల్ సప్లై కార్యాలయంలో అప్పగించినప్పటికీ.. మీసేవలో దరఖాస్తు వివరాలతో ప్రత్యేక సిబ్బంది ద్వారా రీ సర్వే నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని అధికారులు చెబుతున్నారు. ఈ సర్వే కోసం ఓ ప్రత్యేకమైన యాప్‌ను కూడా రూపొందించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నదని వారు అంటున్నారు. సర్వేలో అసలైన అర్హులను గుర్తించి వారికి కార్డులను అందజేయాలంటే 15 నుంచి నెల రోజుల సమయం పట్టవచ్చునని అధికారులు అభిప్రాయపడుతున్నారు.



బాలానగర్ సివిల్ సప్లై కార్యాలయం వద్ద పోటెత్తిన రేషన్ కార్డు దరఖాస్తుదారులు



వచ్చిన దరఖాస్తులు

వైభవంగా త్రిమూర్తి స్వరూప గురుదత్త స్వామి విగ్రహ ప్రతిష్ఠ

ఫతేనగర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ భరత్‌నగర్ హరిహర క్షేత్రంలో త్రిమూర్తి స్వరూప గురుదత్త స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్ఛరణలతో శాస్త్రీయంగా గురుదత్త స్వామి విగ్రహ ప్రతిష్ఠ గావించారు. ఆలయ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నాగిరెడ్డి పర్యవేక్షణలో ఈ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి బండిరమేష్, కూకట్‌పల్లి కాంగ్రెస్ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొండకింది పుష్పారెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు, లక్ష్మయ్య, వెంకటేశ్ యాదవ్, లక్ష్మీనారాయణ, సంతోష్, మూర్తి రమేష్, నాగరాజు నాయుడు, భక్తులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

పూజల్లో జనసేన, బీజేపీ నాయకులు

హరిహర క్షేత్రంలో జరిగిన త్రిమూర్తి స్వరూప గురుదత్త స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో కూకట్‌పల్లి జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్, మూసాపేట్ కార్పొరేటర్ కొడిచర్లమహేందర్ పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పూజలకు విచ్చేసిన నాయకులను పట్టు వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.



విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న జనసేన, బీజేపీ నాయకులు



పర్వత్‌నగర్ మినీ ఫంక్షన్ హాల్‌లో సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సబీహ బేగం



బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో శోభనా కాలనీలో సేవాలాల్ కు నివాళులు

ఆదర్శప్రాయుడు సేవాలాల్

ఘనంగా సంత్ సేవాలాల్‌జీ మహరాజ్ జయంతి ఉత్సవాలు

అల్లాపూర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): బంజారా సామాజిక వర్గపు ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్‌జీ మహరాజ్ జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. అల్లాపూర్ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో పర్వత్ నగర్ మినీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలకు అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ గౌసుద్దీన్ ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. హింస తగదని బోధించిన ఆయన మత్తు, ధూమపానం శాపమన్నారని కార్పొరేటర్ తెలిపారు. సేవాలాల్ కేవలం బంజారాలకే కాకుండా ఎంతో మందికి ఆదర్శప్రాయుడన్నారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు బద్రునాయక్, ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయక్, పర్వత్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాబా జాహెద్ షరీఫ్, టీఆర్ఎస్ రాజు, కొండం శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, బ్రహ్మ, మాధవాచారి, రామారావు, రామ్‌చందర్, లింగం పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ రమ్యగ్రౌండ్‌లో ర్యాలీని ప్రారంభిస్తున్న శేరి సతీష్‌రెడ్డి

సేవాలాల్‌నగర్‌లో

బాలానగర్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): సంత్ సేవాలాల్ బంజారాలకు చేసిన సేవలు వెలకట్టలేనివని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. సంత్‌సేవాలాల్ జయంతి సందర్భంగా సేవాలాల్‌నగర్‌లో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో పాల్గొని సేవాలాల్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

శోభనా కాలనీలో

ఫతేనగర్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్‌లో సంత్ సేవాలాల్ మహరాజ్‌కు కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు నివాళులు అర్పించారు. ఫతేనగర్ సేవాలాల్ బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో శోభనా కాలనీ రోడ్‌నెంబర్-8లో నిర్వహించిన జయంతి వేడుకల్లో సేవాలాల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

కేపీహెచ్‌బీ రమ్యగ్రౌండ్‌లో

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ రమ్యగ్రౌండ్‌లో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ అవతరించారన్నారు. టెంపుల్ బస్టాప్, బీఎస్ఎన్ఎల్ క్వార్టర్స్, నాలుగో ఫేజ్, రమ్య గ్రౌండ్ ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు.

బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ట్రెయినీ ఐపీఎస్‌లు

- శిక్షణలో పోలీస్ శాఖ పనితీరును తెలుసుకున్న ట్రైనీ ఐపీఎస్‌లు

బాలానగర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): శిక్షణలో భాగంగా 2024 బ్యాచ్ ట్రెయినీ ఐపీఎస్‌లు శనివారం ఉదయం బాలానగర్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వారంతా పోలీస్‌స్టేషన్‌లోనే గడిపారు. పోలీస్‌స్టేషన్‌లో కేసుల ఇంటరాగేషన్, ఎఫ్ఐఆర్ నమోదు, నిందితుల రిమాండ్, చార్జిషీట్ దాఖలు, కేసుల దర్యాప్తులో పాటించాల్సిన అంశాలను బాలానగర్ సీఐ టి.నర్సింహరాజు వారికి వివరించారు. సిబ్బంది పనితీరు, ఫిర్యాదుల స్వీకరణ, కేసుల దర్యాప్తును వారు పరిశీలించారు. 2024 ట్రైనీ ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన శశాంత్.ఎన్.ఎం(కర్ణాటక), అభిషేక్ షిరా (రాజస్థాన్), హస్సన్ రియాజ్ (మల్దీవ్) పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన వారిలో ఉన్నారు. ట్రైనీ ఐపీఎస్‌లతో పాటు బాలానగర్ ఎస్సైలు రాంనారాయణ్, హాజి మియా, సరళ, ఏఎస్‌ఐలు ఆంజనేయులు, ప్రభాకర్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



ట్రెయినీ ఐపీఎస్‌లకు కేసుల దర్యాప్తును, సీసీ కెమెరాల పనితీరును, ఎఫ్ఐఆర్ నమోదును వివరిస్తున్న బాలానగర్ సీఐ



వృక్షార్చన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

వృక్షార్చన పోస్టర్‌ను ఆవిష్కరణ

హైదర్‌నగర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వృక్షార్చన పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానికులు శ్యామలరాజు, సుబ్బరాజు, శ్రీనివాస్, రోజా, రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కైత్లాపూర్ ప్రాంతంలోని హౌసింగ్‌బోర్డు స్థలంలో ఓ మహిళ మృతదేహం లభ్యమైంది. సానికుల ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు శనివారం సంఘటనా స్థలానికి చేరుకున్నారు. 30-35 ఏళ్ల వయస్సు గల మహిళగా పోలీసులు గుర్తించారు. గుర్తుపట్టడానికి వీలులేకుండా ఉన్న మృతదేహం పక్కన చీర లభించిందన్నారు. దీంతో ఎవరైనా చంపేసి ఇక్కడ పడేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మహిళా లేక ట్రాన్స్ జెండరా అనే దానిపై స్పష్టత లేదు. డాగ్ క్లూస్ టీం అక్కడ పర్యటించారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికీ తరలించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అల్లాపూర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని ఆ శాఖ అధికారి ఏ.ఈ. రాకేష్ కుమార్ గౌడ్ తెలిపారు. రోడ్డు విస్తరణ పనుల కారణంగా 11 కే.వీ. ఫీడర్స్ హ్యూండాయ్ ఫీడర్ ఎమనేటింగ్ ఫ్రం 33 బై 11 కేవి ఎన్.ఐ.ఏ. ఎస్.ఎస్. పరిధిలోని ఎస్-కన్వెన్షన్ లేన్, బుట్ట కన్వెన్షన్ రోడ్ నుంచి నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ వరకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

కేపీహెచ్‌బీకాలనీలో..

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్పీడీసీఎల్ బాలాజీనగర్ సెక్షన్ పరిధిలో 33 కేవీ లైన్ ఇంటర్ లింకింగ్ పనుల కారణంగా ఆదివారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ భీమాలింగప్ప ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కూకట్‌పల్లి కోర్టు, అంబేడ్కర్ నగర్, కైత్లాపూర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కూకట్‌పల్లి నూతన కార్యవర్గం ఎన్నిక

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (143) కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం ప్రకటించారు. అధ్యక్షుడిగా నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కోహీర్ నాగరాజు యాదవ్, కోశాధికారిగా సాదా మహేష్‌లను నియమిస్తూ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లం నారాయణ, ఆస్కానీ మారుతీసాగర్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్ మాట్లాడుతూ మిగతా కార్యవర్గాన్ని త్వరలోనే ప్రకటిస్తామన్నారు.

కూకట్‌పల్లిలో అర్హులైన జర్నలిస్ట్‌లకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాల విషయంలో నూతన కమిటీ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. యూనియన్ తరఫున జర్నలిస్ట్ కుటుంబాలకు మేలు జరిగేలా కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

15.950 కిలోల గంజాయి స్వాధీనం

(5వ పేజీ తరువాయి)

తెలిపిన వివరాల ప్రకారం.. కొంతమంది స్మగ్లర్లు ముఠాగా ఏర్పడి ఒడిశా నుంచి గంజాయిని గుట్టుగా సికింద్రాబాద్‌కు తరలిస్తున్నారు. అప్పటికే అక్కడ సిద్ధంగా ఉంటున్న ఉత్తరప్రదేశ్, ఢిల్లీకి చెందిన సరఫరాదారులకు సరుకును అందజేయడంతో వారు రైల్లో తరలిస్తున్నారు. ఈ క్రమంలో ఒడిశాకు చెందిన స్మగ్లర్స్ సికింద్రాబాద్ వరకు సరుకును తీసుకొచ్చి ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనోజ్, ధనుంజయకు శనివారం అందజేశారు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ వెంకటేశ్వర్లు బృందం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో నిందితులను పట్టుకున్నారు. వారి నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులను సికింద్రాబాద్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. గంజాయి స్మగ్లర్స్‌ను పట్టుకున్న ఎస్‌టీఎఫ్ టీమ్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి. కమలాసన్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ భాస్కర్ అభినందించారు.

చిక్కడపల్లిలో 8 మంది అరెస్ట్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): గంజాయి త్రాగడానికి గుమిగూడడంతోపాటు గంజాయి బేరాలు చేస్తున్న 8 మందిని శనివారం రాత్రి చిక్కడపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ బి. రాజునాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆర్టీసీక్రాస్‌రోడ్ బస్‌భవన్ ఎదురు వీధిలో రిసాలకు చెందిన మహ్మద్ సిద్దిక్‌ఖాన్(25), మహ్మద్ నాసిర్(20), మహ్మద్ సైఫ్(20), రామ్‌నగర్‌కు చెందిన మహ్మద్ షోయబ్(25), బేగంపేటకు చెందిన పీక జతిన్(21), పీక ఆర్య(19), మహ్మద్ ఫర్దీన్(21), తిరుమలగిరికి చెందిన ఎస్ విఘ్నేష్(26)లను సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ బృందంతోకలిసి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కాగా వీరిలో అయిదుగిరిని కోర్టులో ప్రవేశపెట్టామని మిగతా ముగ్గురికి నోటీసులు ఇవ్వడం జరిగిందని వివరించారు. వారివద్దనుంచి 300 గ్రాముల గంజాయి, 12270 రూపాయలు, 2 బైక్‌లు, 9 సెల్‌ఫోన్‌లు సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎవరైనా గంజాయి , డ్రగ్స్ సేవించినా, విక్రయించినా కఠినచర్యలు ఉంటాయని ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ హెచ్చరించారు.

కేపీహెచ్‌బీలో ఒకరు

హైదర్‌నగర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): గంజాయి అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మహరాష్ట్రకు చెందిన సయ్యద్ సోహెల్ కేపీహెచ్‌బీలో గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు దాడి చేసిపట్టుకున్నారు. అతని వద్ద నుంచి 650గ్రాముల డ్రై గంజాయి, 20ఎంఎల్ హాష్ ఆయిల్ స్వాధీనం చేసుకుని ఎస్ఓటీ పోలీసులు అతనిని కేపీహెచ్‌బీ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బెయిల్‌పై విడుదలై పరారీలో..

- తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు రౌడీషీటర్ల అరెస్ట్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): బెయిల్‌పై విడుదలపై పరారీలో ఉన్న ఇద్దరు రౌడీషీటర్లను సౌత్‌ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అరెస్ట్ చేశారు. చాంద్రాయణగుట్ట, మాదన్నపేట పోలీస్‌స్టేషన్‌లలో 18 చోరీ, దాడి కేసుల్లో నిందితుడిగా ఉన్న రౌడీషీటర్ హబీబ్ తల్హాబిన్ అబ్దుల్ ఖదీర్ అల్‌ఐదూర్ అలియాస్ హబీబ్ తల్హా బెయిల్‌పై విడుదలై కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. పలు పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో 7 నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ అయ్యాయి. మాదన్నపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీషీటర్ కె. ఆనంద్ అగర్వాల్ అలియాస్ మహ్మద్ జోయబ్ అలియాస్ ఎలుక అలియాస్ అన్నుపై రౌడీషీటర్ భక్తియాస్ ఖురేషీ హత్యకేసుతోపాటు ఎన్‌డీపీఎస్, ఆర్మ్‌యాక్ట్ వంటి 11 కేసులున్నాయి. గంజాయి కేసులో 2024 ఆగస్టులో ఇతడిని పోలీసులు అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చినప్పటి నుంచి తప్పించుకు తిరుగుతున్నాడు. ఇతడిపై 2 నాన్‌బెయిలబుల్ వారెంట్లు ఉన్నాయి. వీరిద్దరూ మాదన్నపేటలో ఉన్నట్లు సమాచారం అందుకున్న సౌత్‌ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి 2.30 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం ఇద్దరినీ ఆయా పోలీస్‌స్టేషన్‌లకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ ఏడీసీపీ అందె శ్రీనివాసరావు తెలిపారు.

ఫోన్ హ్యాక్.. స్క్రీన్ బ్లాక్ చేసి

రూ.1.43 లక్షలు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కస్టమర్ కేర్ నంబర్ కోసం ఇంటర్నెట్‌లో వెతికిన బాధితుడు.. సైబర్ నేరగాళ్ల వలకు చిక్కాడు. అతడిని మాటలతో మాయచేసిన క్రిమినల్స్ మోసపూరిత లింక్‌లు పంపి ఫోన్ హ్యాక్ చేసి రూ. 1.43 లక్షలు కొట్టేశారు. మోసపోయినట్లు ఆలస్యంగా గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. నగరానికి చెందిన బాధితుడి బ్యాంక్ ఖాతా నుంచి రూ. 399 డెబిట్ అయినట్లు మెస్సేజ్ వచ్చింది. ఆ మెసేజ్‌లు చూస్తే 'కుకు ఎఫ్ఎమ్' సబ్‌స్క్రైబ్ నిమిత్తం డెబిట్ అయినట్లు తెలిసింది. దాంతో ఎలాగైనా డబ్బులు డెబిట్ కాకుండా ఆపేయాలని, 'కుకు ఎఫ్ఎమ్' కస్టమర్ కేర్ కోసం ఆన్‌లైన్‌లో వెతికాడు. అప్పుడు అతడికి ఒక నంబర్ కనిపించింది. వారికి ఫోన్ చేసి తన సబ్‌స్క్రైబ్‌ను తొలగించాలని కోరాడు. అందుకు అవతలి వ్యక్తి స్పందిస్తూ.. ఏ బ్యాంక్ నుంచి డబ్బులు డెబిట్ అవుతున్నాయో ఖాతా వివరాలు ఇవ్వండి అని చెప్పాడు. దాంతో బాధితుడు అతడు చెప్పినట్లు చేశాడు. ఆ తర్వాత ఒక లింక్‌ను పంపి ఓపెన్ చేసి, మీ ఖాతా నుంచి రూ.1 ట్రాన్స్‌ఫర్ చేయండి ఆ తర్వాత మేము లావాదేవీలు అన్ని ఆపేస్తామని హామీ ఇచ్చాడు. అందుకు సంబంధించిన ప్రాసెస్ అంతా వీడియోకాల్ చేసి చూపించాడు. బాధితుడు వారు చెప్పినట్లు చేశారు. తన ఖాతా నుంచి రూ. 1 డెబిట్ అయిన వెంటనే బాధితుడి ఫోన్ స్క్రీన్ బ్లాక్ అయింది. ఫోన్ ఆన్‌లోనే ఉండడంతో బాధితుడు తన స్క్రీన్ బ్లాక్ అయిన విషయాన్ని చెప్పగా.. కంగారు పడొద్దు. కొద్దిసేపు అలాగే అవుతుంది. కాసేపట్లో ప్రాసెస్ అయిపోతుందని నమ్మించాడు. ఆ తర్వాత ఫోన్‌లో ఎవరూ స్పందించలేదు. బాధితుడు అయోమయానికి గురయ్యాడు. సుమారు 40 నిమిషాల తర్వాత తిరిగి ఫోన్ స్క్రీన్ ఆన్ అయింది. ఆ తర్వాత వెంటవెంటనే బ్యాంకు మెసేజ్‌లు రావడాన్ని గుర్తించి చెక్ చేయగా.. తన ఖాతా నుంచి మొత్తం రూ. 1,43,212 డెబిట్ అయినట్లు తేలింది. దాంతో హుటాహుటిన బాధితుడు బ్యాంక్‌కు వెళ్లి జరిగిన విషయం చెప్పగా.. మీరు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కడంతో వారు మీ ఖాతాలో డబ్బులు దోచేశారని చెప్పారు. బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రామాలయంలో పూజలు చేస్తున్న ప్రధాన అర్చకుడు, మహిళా భక్తులు


రామాలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఖైల్‌కాలనీ, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): మేళతాళాలు.. మంగళవాయిద్యాల నడుమ రామాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. భారతీనగర్ డివిజన్ పరిధిలో గల భెల్ ఎంఐజీకాలనీలో రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన ప్రసిద్ధక్షేత్రంగా పేరుపొందిన రామాలయంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు జరిగాయి. స్వామివారి మూలమూర్తులకు పూర్ణాభిషేకం, నూతన వస్త్రాలంకరణ, విశేష ఆరాధన జరిగాయి. ప్రత్యేక పూజలనంతరం మహిళలు రోటిలో పసుపుకొమ్ములను దంచారు. సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో గల పుట్టవద్ద పూజలు చేసి మృత్తికా సంగ్రహణం చేశారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ, అంకురారోపణ, వాస్తుపూజ, అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం పూజలు దేవాలయ ప్రధాన అర్చకులు వెంకట భాస్కర సత్యనారాయణ చార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



చందానగర్ అయ్యప్ప స్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

అయ్యప్ప స్వామి ఆలయంలో విశేష పూజలు



పుష్పాలంకరణలో దర్శన మిచ్చిన అయ్యప్ప స్వామి

చందానగర్, ఫిబ్రవరి15 (ఆంధ్రజ్యోతి): చందానగర్, పీజేఆర్‌లోని అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప జన్మనక్షత్రమైన మూలనక్షత్రం సందర్భంగా శనివారం భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కొనసాగిన పూజల్లో పంచామృతాభిషేకాలు, అర్చనలు పుష్పాలంకరణ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం స్వామివారికి పల్లకీసేవ నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమంలో ప్రసాద్ గురుస్వామి, భక్తులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

చందానగర్, ఫిబ్రవరి15 (ఆంధ్రజ్యోతి): చందానగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భక్తులు విశేష పూజలు చేశారు. స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు,స్వామివారికి పుష్పాలంకరణ చేశారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.కార్యక్రమంలో అలయ కమిటీ సభ్యులు, అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

భవానీశంకరాలయ వార్షికోత్సవం ప్రారంభం

చందానగర్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీ భవానీశంకరాలయ 25వ శివోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పది రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహించి మహాశివరాత్రి పర్వదినం రోజు అత్యంత విశేషంగా పూజలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



హోమం చేస్తున్న భక్తులు, కలశపూజచేస్తున్న భక్తులు

ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

చందానగర్, ఫిబ్రవరి15 (ఆంధ్రజ్యోతి: శేరిలింగంపల్లి డివిజన్ సురభికాలనీలోని అభయాంజనేయస్వామి, కాశీ విశ్వేశ్వర రాజరాజేశ్వరీ దేవి ఆలయ సముదాయ 6 వార్షికోత్సవ వేడుక శనివారం నిర్వహించారు. పంచామృతాభిషేకాలు, అర్చనలు హోమం అనంతరం స్వామివార్లకు పుష్పాలంకరణ చేశారు.



ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగిస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

చందానగర్, ఫిబ్రవరి15 (ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ పరిధిలోని జాతీయ రహదారి మియాపూర్ నుంచి భెల్ చౌరస్తా వరకు ఇరువైపుల ఉన్న ఫుట్‌పాత్ ఆక్రమణలను మూడు రోజుల నుంచి జీహెచ్‌ఎంసీ అధికారులు తొలగిస్తున్నారు. ఈ ఫుట్‌పాత్‌లతో పాదచారులు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎన్నోసార్లు ప్రజావాణిలో ఫిర్యాదులు చేశారు. దీంతో అధికారులు ఫుట్‌పాత్‌లను తొలగించాలని నోటీసులు కూడా ఇచ్చారు. అయినా వినకపోవడంతో అధికారులు కూల్చివేస్తున్నారు. ఈ సందర్భంగా ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరి పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

సీఎం సహాయనిధి మంజూరి పత్రాలు అందజేత

హైదర్‌నగర్, ఫిబ్రవరి15 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ ప్రేమ్‌నగర్ కాలనీకి చెందిన సమీనా బేగంకు సీఎం సహాయనిధి కింద రూ.2.50 లక్షలు మంజూరయ్యాయి. దీంతో వారి కుటుంబ సభ్యులకు శనివారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మంజూరి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు.

పనులు నత్తనడకే..!

- రెండేళ్లు గడిచినా పూర్తికాని వరదనీటి కాల్వ పనులు
- గచ్చిబౌలి రోడ్డు మూసివేతతో వాహనదారుల ఇబ్బందులు

గచ్చిబౌలి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): చందానగర్, శేరిలింగంపల్లి డివిజన్ల మధ్యలో కొనసాగుతున్న వరదనీటి కాల్వ పనులు ప్రారంభమై రెండేళ్లు గడిచినా ఇంకా పూర్తికాలేదు. దీంతో వాహన దారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య గత 30 ఏళ్లుగా కొనసాగుతోంది. అధికారులు ఏటా వర్షాకాలం ముందు తూతూమంత్రంగా పనులు చేస్తూ.. శాశ్వత పరిష్కారమంటారు. మళ్లీ వర్షాకాలంలో ప్రజల ఇబ్బందులు యథాతథం. దీనివల్ల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అవుతోంది. ఈ పనుల వల్ల అధికారులు, కాంట్రాక్టర్లే లాభపడుతున్నారు. సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నచందంగా కొనసాగుతోంది. చిన్నపాటి వర్షం పడితే చాలు పాతముంబయ్ రాకపోకలు బంద్ చేస్తారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామంటూ 2023 ఆగస్టు 20న రూ.4 కోట్లతో వరదనీటి కాల్వ పనులకు శంకుస్థాపనలు చేసినా.. రెండేళ్లు కావస్తున్నా పనులు మాత్రం పూర్తికాలేదు.. లింగంపల్లి, తారానగర్ నుండి గచ్చిబౌలి వెళ్లే రహదారిని మూసివేయడంతో వాహనాలు నల్లగండ్ల ఫ్లైఓవర్ మీదుగా వెళ్తున్నాయి. దీంతో తీవ్ర ట్రాఫిక్‌జాం అవుతుంది. బస్సులు పూర్తిగా నిషేధించారు.





చందానగర్ - లింగంపల్లి మధ్యలో వరదనీటి కాల్వ పనులు, రోడ్డు మూసివేతతో ప్రయాణికుల పాట్లు

ఈరోడ్డు మూసివేయడంతో పాపిరెడ్డికాలనీ, దూబేకాలనీ, ఆదర్శనగర్, భిక్షపతినగర్, గచ్చిబౌలి ప్రజలతో పాటు ఐటీ ఉద్యోగులు అవస్థలు పడుతున్నారు. అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు జరిపించి పూర్తిచేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

వాహనదారుల పాట్లు

అధికారులు పనులు జరుగుతున్న ప్రాంతంలో రోడ్డు మూసివేయడంతో ద్విచక్రవాహన దారులు రోడ్డుపై నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. ఇది సర్కస్ ఫీట్లను తలపిస్తోంది.

నిత్యం వాహన ధ్వనులతో ఇబ్బంది

తారానగర్ గచ్చిబౌలి రోడ్డుకు వరదనీటి కాల్వ పనుల వల్ల రోడ్డును మూసివేయడంతో ద్విచక్ర వాహన దారులు తారానగర్, లింగంపల్లి పాత గ్రామం నుంచి ఇరుకైన రోడ్ల నుంచి రాకపోకలు సాగించడంతో మాకు కంటిమీద కునుకు లేకుండా పోతుంది. నిత్యం వాహనాల ధ్వనులతో ఇబ్బందిగా మారింది.

\- ఎల్లేశ్, లింగంపల్లి

త్వరలో పనులు పూర్తిచేస్తాం

వరదనీటి కాల్వ పనులు ఆలస్యమైన మాట వాస్తవమే. కాంట్రాక్టర్ సాంకేతిక కారణాలని చెబుతున్నారు. ఈ 15 రోజుల్లో 90 శాతం పనులు పూర్తయ్యాయి. మరో 10 శాతం పనులు పూర్తిచేసి మూసిన రోడ్డును తిరిగి వాడుకలోకి తీసుకువస్తాం. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేస్తాం.

\- శంకర్, జోనల్ సూపరింటెండెంట్ ఇంజనీర్



కార్యక్రమంలో పాల్గొన్న మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ, ప్రతినిధులు

పేద బాలికలకు 500 హెచ్‌పీవీ వ్యాక్సిన్లు

- ఒప్పందం చేసుకున్న గ్రేస్ క్యాన్సర్, ఇన్ఫోసిస్ ఫౌండేషన్, తెలంగాణ సంక్షేమశాఖ

మాదాపూర్, ఫిబ్రవరి15 (ఆంధ్రజ్యోతి): గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఇన్ఫోసిస్ ఫౌండేషన్, తెలంగాణ ప్రభుత్వ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ డైరెక్టర్ కాంతి వెస్లీ సమక్షంలో నగరంలోని పేద బాలికలకు 500 హెచ్‌పీవీ వ్యాక్సిన్లను ఉచితంగా ఇవ్వడానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్, కాంతి వెస్లీ మాట్లాడుతూ, తెలంగాణ క్యాన్సర్ రహిత రాష్ట్రంగా మారాలని కోరారు. శనివారం అంతర్జాతీయ బాలల క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇన్ఫోసిస్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్‌లు 500 మంది లబ్ధిదారులకు మద్దతు ఇస్తుండగా, మొత్తం 1000 డోసులుగా ఉంటుంది. లబ్ధిదారులు ఆరు నెలల లోపు రెండు డోసులు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఆధునిక జీవనశైలితో ఉదరకోశ వ్యాధులు

- వెల్లడించిన పలువురు వైద్యులు



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కిమ్స్ సీఎండీ డాక్టర్ భాస్కర్‌రావు

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఆధునిక జీవన శైలి, పాశ్చత్య తరహా ఆహారపు అలవాట్లు, కదలకుండా ఎక్కువసేపు ఒకే చోట ఉండిపోవడం వంటి అలవాట్లతో భారతదేశంలో ఉదరకోశ వ్యాధులు ఎక్కువ అవుతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన దశాబ్ద కాలంలో మన దేశంలో కోలో - రెక్టల్ క్యాన్సర్ కేసుల సంఖ్య బాగా పెరిపోయిందని, అలాగే ఇన్‌ఫ్లమేటరీ బొవెల్ డీసీజ్ (ఐబీడీ), క్రాన్స్ డీసీజ్, ఇతర సమస్యలు ఎక్కువవుతున్నాయి పలువురు వైద్యులు అభిప్రాయపడ్డారు. కిమ్స్ ఆస్పత్రి, కిమ్స్ - సన్‌షైన్ ఆస్పత్రుల ఆధ్వర్యంలో మినిస్టర్ రోడ్డులోని కిమ్స్ ఆస్పత్రి ఆడిటోరియంలో శుక్ర, శనివారాల్లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ వార్షిక సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి 500 మందికి పైగా సర్జికల్, మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టులు, ఇతర విభాగాల సర్జన్లు, వైద్యులు, సర్జికల్ అంకాలజిస్టులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ జి.పార్థసారధి మాట్లాడుతూ.. దశాబ్దకాలంగా వ్యాధులు ఎక్కువ కావడంతో పాటు చికిత్స పద్ధతులు కూడా మారిపోయాయన్నారు. కోలో- రెక్టల్ క్యాన్సర్ విషయంలో సరికొత్త శస్త్ర చికిత్స, కీమోథెరపీలు వచ్చాయని వివరించారు.

15.950 కిలోల గంజాయి స్వాధీనం

(5వ పేజీ తరువాయి)

తెలిపిన వివరాల ప్రకారం.. కొంతమంది స్మగ్లర్లు ముఠాగా ఏర్పడి ఒడిశా నుంచి గంజాయిని గుట్టుగా సికింద్రాబాద్‌కు తరలిస్తున్నారు. అప్పటికే అక్కడ సిద్ధంగా ఉంటున్న ఉత్తరప్రదేశ్, ఢిల్లీకి చెందిన సరఫరాదారులకు సరుకును అందజేయడంతో వారు రైల్లో తరలిస్తున్నారు. ఈ క్రమంలో ఒడిశాకు చెందిన స్మగ్లర్స్ సికింద్రాబాద్ వరకు సరుకును తీసుకొచ్చి ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనోజ్, ధనుంజయకు శనివారం అందజేశారు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ వెంకటేశ్వర్లు బృందం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో నిందితులను పట్టుకున్నారు. వారి నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులను సికింద్రాబాద్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. గంజాయి స్మగ్లర్స్‌ను పట్టుకున్న ఎస్‌టీఎఫ్ టీమ్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి. కమలాసన్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ భాస్కర్ అభినందించారు.

చిక్కడపల్లిలో 8 మంది

చిక్కడపల్లి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): గంజాయి త్రాగడానికి గుమిగూడడంతోపాటు గంజాయి బేరాలు చేస్తున్న 8 మందిని శనివారం రాత్రి చిక్కడపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ బి.రాజునాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆర్టీసీక్రాస్‌రోడ్ బస్ భవన్ ఎదురు వీధిలో రిసాలకు చెందిన మహ్మద్ సిద్దిక్‌ఖాన్(25), మహ్మద్ నాసిర్(20), మహ్మద్ సైఫ్(20), రామ్‌నగర్‌కు చెందిన మహ్మద్ షోయబ్(25), బేగంపేటకు చెందిన పీక జతిన్ (21), పీక ఆర్య(19), మహ్మద్ ఫర్దీన్(21), తిరుమలగిరికి చెందిన ఎస్ విఘ్నేష్(26)లను సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ బృందంతోకలిసి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కాగా వీరిలో అయిదుగిరిని కోర్టులో ప్రవేశపెట్టామని మిగతా ముగ్గురికి నోటీసులు ఇచ్చినట్లు వివరించారు. వారివద్దనుంచి 300 గ్రాముల గంజాయి, రూ.12,270 2 బైక్‌లు, 9 సెల్‌ఫోన్‌లు సీజ్ చేశామన్నారు. ఎవరైనా డ్రగ్స్ సేవించినా, విక్రయించినా కఠినచర్యలు ఉంటాయని ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ హెచ్చరించారు.

కేపీహెచ్‌బీలో ఒకరు

హైదర్‌నగర్,ఫిబ్రవరి15(ఆంధ్రజ్యోతి): గంజాయి అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మహారాష్ట్రకు చెందిన సయ్యద్ సోహెల్ కేపీహెచ్‌బీలో గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్‌ఓటీ పోలీసులు దాడి చేసిపట్టుకున్నారు. అతని వద్ద నుంచి 650గ్రాముల డ్రై గంజాయి, 20ఎంఎల్ హాష్ ఆయిల్ స్వాధీనం చేసుకుని ఎస్‌ఓటీ పోలీసులు అతనిని కేపీహెచ్‌బీ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బెయిల్‌పై విడుదలై పరారీలో..

తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు రౌడీషీటర్ల అరెస్ట్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): బెయిల్‌పై విడుదలపై పరారీలో ఉన్న ఇద్దరు రౌడీషీటర్లను సౌత్‌ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అరెస్ట్ చేశారు. చాంద్రాయణగుట్ట, మాదన్నపేట పోలీస్‌స్టేషన్‌లలో 18 చోరీ, దాడి కేసుల్లో నిందితుడిగా ఉన్న రౌడీషీటర్ హబీబ్ తల్హాబిన్ అబ్దుల్ ఖదీర్ అల్‌ఐదూర్ అలియాస్ హబీబ్ తల్హ బెయిల్‌పై విడుదలై కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. పలు పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో 7 నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ అయ్యాయి. మాదన్నపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీషీటర్ కె. ఆనంద్ అగర్వాల్ అలియాస్ మహ్మద్ జోయబ్ అలియాస్ ఎలుక అలియాస్ అన్నుపై రౌడీషీటర్ భక్తియార్ ఖురేషీ హత్యకేసుతోపాటు ఎన్‌డీపీఎస్, ఆర్మ్‌యాక్ట్ వంటి 11 కేసులున్నాయి. గంజాయి కేసులో 2024 ఆగస్టులో ఇతడిని పోలీసులు అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చినప్పటి నుంచి తప్పించుకు తిరుగుతున్నాడు. ఇతడిపై 2 నాన్‌బెయిలబుల్ వారెంట్లు ఉన్నాయి. వీరిద్దరూ మాదన్నపేటలో ఉన్నట్లు సమాచారం అందుకున్న సౌత్‌ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి 2.30 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం ఇద్దరినీ ఆయా పోలీస్‌స్టేషన్‌లకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ ఏడీసీపీ అందె శ్రీనివాసరావు తెలిపారు.

ఫోన్ హ్యాక్.. స్క్రీన్ బ్లాక్ చేసి

- రూ.1.43 లక్షలు కొట్టేసిన సైబర్ క్రిమినల్స్
- కస్టమర్ కేర్‌కు ఫోన్ చేసినందుకు..

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కస్టమర్ కేర్ నంబర్ కోసం ఇంటర్నెట్‌లో వెతికిన బాధితుడు.. సైబర్ నేరగాళ్ల వలకు చిక్కాడు. అతడిని మాటలతో మాయచేసిన క్రిమినల్స్ మోసపూరిత లింక్‌లు పంపి ఫోన్ హ్యాక్ చేసి రూ. 1.43 లక్షలు కొట్టేశారు. మోసపోయినట్లు ఆలస్యంగా గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. నగరానికి చెందిన బాధితుడి బ్యాంక్ ఖాతా నుంచి రూ. 399 డెబిట్ అయినట్లు మెస్సేజ్ వచ్చింది. ఆ మెసేజ్‌లు చూస్తే 'కుకు ఎఫ్‌ఎమ్' సబ్‌స్క్రైబ్ నిమిత్తం డెబిట్ అయినట్లు తెలిసింది. దాంతో ఎలాగైనా డబ్బులు డెబిట్ కాకుండా ఆపేయాలని, 'కుకు ఎఫ్‌ఎమ్' కస్టమర్ కేర్ కోసం ఆన్‌లైన్‌లో వెతికాడు. అప్పుడు అతడికి ఒక నంబర్ కనిపించింది. వారికి ఫోన్ చేసి తన సబ్‌స్క్రైబ్‌ను తొలగించాలని కోరాడు. అందుకు అవతలి వ్యక్తి స్పందిస్తూ.. ఏ బ్యాంక్ నుంచి డబ్బులు డెబిట్ అవుతున్నాయో ఖాతా వివరాలు ఇవ్వండి అని చెప్పాడు. దాంతో బాధితుడు అతడు చెప్పినట్లు చేశాడు. ఆ తర్వాత ఒక లింక్‌ను పంపి ఓపెన్ చేసి, మీ ఖాతా నుంచి రూ.1 ట్రాన్స్‌ఫర్ చేయండి ఆ తర్వాత మేము లావాదేవీలు అన్ని ఆపేస్తామని హామీ ఇచ్చాడు. అందుకు సంబంధించిన ప్రాసెస్ అంతా వీడియోకాల్ చేసి చూపించాడు. బాధితుడు వారు చెప్పినట్లు చేశారు. తన ఖాతా నుంచి రూ. 1 డెబిట్ అయిన వెంటనే బాధితుడి ఫోన్ స్క్రీన్ బ్లాక్ అయింది. ఫోన్ ఆన్‌లోనే ఉండడంతో బాధితుడు తన స్క్రీన్ బ్లాక్ అయిన విషయాన్ని చెప్పగా.. కంగారు పడొద్దు. కొద్దిసేపు అలాగే అవుతుంది. కాసేపట్లో ప్రాసెస్ అయిపోతుందని నమ్మించాడు. ఆ తర్వాత ఫోన్‌లో ఎవరూ స్పందించలేదు. బాధితుడు అయోమయానికి గురయ్యాడు. సుమారు 40 నిమిషాల తర్వాత తిరిగి ఫోన్ స్క్రీన్ ఆన్ అయింది. ఆ తర్వాత వెంటవెంటనే బ్యాంకు మెసేజ్‌లు రావడాన్ని గుర్తించి చెక్ చేయగా.. తన ఖాతా నుంచి మొత్తం రూ. 1,43,212 డెబిట్ అయినట్లు తేలింది. దాంతో హుటాహుటిన బాధితుడు బ్యాంక్‌కు వెళ్లి జరిగిన విషయం చెప్పగా.. మీరు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కడంతో వారు మీ ఖాతాలో డబ్బులు దోచేశారని చెప్పారు. బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్

- ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు
- పాల్గొన్న పలువురు నాయకులు



సంత్‌సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



నడిగడ్డతండాలో సంత్‌సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

హైదర్‌నగర్, ఫిబ్రవరి15 (ఆంధ్రజ్యోతి): దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకులు బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ అని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం సేవాలాల్ జయంతి వేడుకలో ఆల్విన్ డివిజన్ పీజేఆర్‌నగర్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ భారత సంస్కృతి సంప్రదాయాలను కాపాడిన మహనీయులు సేవాలాల్ అని, హిందూ ధర్మంకోసం ఆయన ఎన్నో సేవలు చేశారని కొనియాడారు.

నడ్డిగడ్డ తండాలో..

మియాపూర్, ఫిబ్రవరి15 (ఆంధ్రజ్యోతి): సంత్‌సేవాలాల్ జయంతిని మియాపూర్ డివిజన్ నడిగడ్డతండాలో తండా గిరిజన సంక్షేమసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, బంజారాల ఆరాధ్య దైవం సంత్‌సేవాలాల్ బంజారాల సంస్కృతిని, ఆధ్యాత్మికను బోధిస్తూ దేశమంతా సంచరిస్తూ బంజారాల సమాజాన్ని ఏకం చేశారని కొనియాడారు.

అంబేడ్కర్ వర్సిటీలో సేవాలాల్ జయంతి

- నివాళులర్పించిన ప్రొఫెసర్లు సూర్య ధనుంజయ్, ఘంటా చక్రపాణి



జయంతిలో పాల్గొన్న మహిళా విశ్వవిద్యాలయ వీసీ ప్రొ. ధనుంజయ్, ప్రొ.ఘంటా చక్రపాణి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): సేవాలాల్ మహరాజ్ దేశంలోని బంజారాల ప్రాంతాల్లో ఆధ్యాత్మిక శక్తిగా కీర్తి గాంచారని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ.సూర్య ధనుంజయ్ అన్నారు. సంత్ సేవాలాల్ 286వ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని డా.బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో శనివారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 'సేవాలాల్-దూరదృష్టి' అనే అంశంపై ప్రొ.సూర్య ధనుంజయ్ స్మారకోపన్యాసం చేశారు. సేవాలాల్ ఒక దార్శనికుడు, తాత్వికవేత్త అని ఆధ్యాత్మిక బోధనలు, భక్తి ప్రవచనాలు చెబుతూ తన జీవితాన్ని బంజారాల కోసం త్యాగం చేశారని చెప్పారు. ఇటీవలి కాలంలో సంత్ సేవాలాల్ కీర్తి తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా ప్రాచుర్యం పొందిందని, దానికి తాను చేసిన పరిశోధనలు, ప్రచురణలు సైతం కారణం కావడం గర్వంగా ఉందన్నారు. అంబేడ్కర్ వర్సిటీ వీసీ ప్రొ.ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ గొప్ప మానవతావాదిగా, బంజారాల ఆరాధ్య దైవంగా కీర్తి పొందినట్లు వివరించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్పాచక్రపాణి, రిజిస్ట్రార్ డా.ఎల్.విజయ కృష్ణారెడ్డి, ఎస్సీ, ఎస్టీ సెల్ ఆఫీసర్ డా.బానోత్ ధర్మ, ప్రొ. చంద్రకళ, డా.ప్రమీల కేతావత్, డా.బోజు శ్రీనివాస్, రెడ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న కూన శ్రీశైలంగౌడ్

బ్రహ్మోత్సవాల్లో శ్రీశైలంగౌడ్ ప్రత్యేక పూజలు

జీడిమెట్ల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): వేణుగోపాల స్వామి ఆశీస్సులు నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ గ్రామంలోని వేణుగోపాల్ స్వామి బ్రహ్మోత్సవాల్లో శనివారం ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో రాజేందర్‌సింగ్, బల్వంతరెడ్డి, రాంచందర్‌గౌడ్, లింగంగౌడ్, శివరాజ్, వెంకటేష్, జైశంకర్‌గౌడ్, శ్రీరాములుగౌడ్ పాల్గొన్నారు.



ధర్మభిక్షం చిత్రపటానికి నివాళులర్పించిన సీపీఐ నాయకులు

ట్యాంక్‌బండ్‌పై ధర్మభిక్షం విగ్రహం ఏర్పాటు చేయాలి: సీపీఐ

జీడిమెట్ల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ధర్మభిక్షంగౌడ్ విగ్రహాన్ని ట్యాంకబండ్‌పై ప్రతిష్టించాలని సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ అన్నారు. ధర్మభిక్షం 103వ జయంతి సందర్భంగా జగద్గిరిగుట్ట సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలంగాణ కోసం ఎన్నో త్యాగాలు చేసిన ధర్మభిక్షం విగ్రహాన్ని ట్యాంకబండ్‌పై ప్రతిష్టించాలని కోరారు. కార్యక్రమంలో సహదేవ్‌రెడ్డి, హరినాథ్, ఇమామ్, నారాయణ, చంద్రయ్య పాల్గొన్నారు.



ఆక్రమణలను తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

హెచ్‌ఎంటీ రోడ్డులో ఆక్రమణల తొలగింపు

జీడిమెట్ల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ హెచ్‌ఎంటీ రోడ్డులో విచ్చలవిడిగా రోడ్డు పక్కన వెలసిన అక్రమ వ్యాపార కేంద్రాలపై జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు శనివారం కొరడా ఝులిపించారు. షాపూర్‌నగర్ నుంచి కుత్బుల్లాపూర్ చౌరస్తావరకు రోడ్డుపక్కన వెలసిన హోటళ్లు, ఇతరదుకాణాలను జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కూల్చివేశారు. ఎవరైనా ఇష్టానుసారంగా రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా జీడిమెట్ల, షాపూర్‌నగర్, చింతల్, సూరారం ప్రాంతాల్లో రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఉమామహేశ్వరాలయం నుంచి శ్రీశైలం బయలు దేరిన శివస్వాములు

శ్రీశైలం బయలు దేరిన శివస్వాములు

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): సూరారం ఎక్స్‌రోడ్డులోని ఉమామహేశ్వరాలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. 41 రోజులుగా శివస్వాములు భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకొని ఉమామహేశ్వర ఆలయం నుంచి పాదయాత్రగా శనివారం శ్రీశైలం బయలుదేరి వెళ్లారు. ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్‌గౌడ్ మాట్లాడుతూ స్వాములు శ్రీశైలం పాదయాత్ర చేసుకొని ఉమామహేశ్వర ఆలయంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలలో పాల్గొనవలసిందిగా కోరారు. సూరారం ఉమామహేశ్వర ఆలయం నుంచి 10 సంవత్సరాలుగా శివస్వాములు పూజలు చేసి కాలినడకన 30 మంది శ్రీశైలం వెళ్లడం జరుగుతుంది. కార్యక్రమంలో గురుస్వాములు రాజశేఖర్, ఎల్లం స్వామి, వీరేష్, శంకర్‌రెడ్డి, బస్వరాజ్, స్వాములు ఉన్నారు.

మల్లికార్జునస్వామి జాతర ప్రారంభం

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): సూరారం డివిజన్ రాజీవ్‌గాంధీనగర్ మెట్‌కానీగూడలో కొలువైన శ్రీమల్లికార్జునస్వామి జాతర ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా వేదపండితుల ఆశీర్వచనాలు, వేదమంత్రాలతో పూజలు ప్రారంభమైనాయి. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో తొలిరోజు స్వామివారికి పూజలు ఘనంగా నిర్వహించారు. జాతర 15 నుంచి 18వరకు జరుగుతుందని, ఆదివారం స్వామివారి ప్రధాన జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రారంభ రోజున సాయంత్రం 5 గంటలకు గంగపూజ, పుట్టపూజతో జాతలో ప్రారంభమైంది. జాతరలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రెండో విడత కులగణన వినియోగించుకోవాలి

నిజాంపేట్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి కులగణన గతంలో వినియోగించుకోలేని కుటుంబాలు తమ వివరాలను సర్వే రెండో విడతలో పొందుపర్చుకోవాలని నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ సాబేర్‌అలీ ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని జీడిమెట్ల ఫేజ్- 5లోని 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియాలోని ఐదో ఫేజ్‌లో, పలు ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరాఫరాలో అంతరాయం వాటిల్లుతుందని ఏఈ ఈఎస్ఆర్ కృష్ణ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

భార్య వెళ్లిపోయిందని భర్త ఆత్మహత్య

దుండిగల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య ఇంటి నుంచి వెళ్లిపోయిందని మనస్తాపానికి గురైన ఓయువకుడు ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా, తాండూరు మండలం, మల్కాపూర్ గ్రామానికి చెందిన వినేష్(24), పూజ భార్యాభర్తలు. గత సంవత్సరం క్రితం ప్రేమవివాహం చేసుకున్నారు. కుటుంబ సభ్యులకు దూరంగా దుండిగల్ పోలీస్‌స్టేషన్ వెనుక భాగంలో ఉన్న ఓకాలనీలో ఇల్లు అద్దెకు తిసుకుని ఉంటున్నారు. భార్యభర్తల మధ్య ఏర్పడిన మనస్పర్థల కారణంగా రెండు రోజుల క్రితం పూజ ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఎంతకు తిరిగి రాకపోవడంతో వినేష్ కుటుంబ సభ్యులు వినేష్ కలిసి గురువారం రాత్రి దుండిగల్ పోలీసులకు పూజ కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం వినేష్ గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈమేరకు దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేశారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



వినేష్ (ఫైల్)

పరికి చెరువును మింగేస్తున్నారు

- హైడ్రా అంటే డోంట్‌కేర్ అంటున్న కబ్జాదారులు
- దర్జాగా అక్రమ నిర్మాణాలు
- పట్టించుకోని అధికారులు



పరికిచెరువును మట్టితో నింపుతున్న దృశ్యం

జీడిమెట్ల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట ప్రాంతం భూదేవిహిల్స్ సమీపంలోని పరికి చెరువును భూకబ్జాదారులు మింగేస్తున్నారు. హైడ్రా అధికారులు ఎన్నిసార్లు హెచ్చరించినా భూకబ్జాదారులు డోంట్‌కేర్ అంటున్నారు. పట్టపగలే పరికిచెరువులో లారీలు, ట్రాక్టర్లతో మట్టిని తీసుకొచ్చి నింపుతున్నా పట్టించుకునే దిక్కులేకుండా పోయింది. ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అడిగే వారు లేరు. కోట్ల రూపాయాల ప్రభుత్వ భూములు కొల్లగొడుతున్న కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది, ఇరిగేషన్ అధికారులు, గాజులరామారం సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు భూ కబ్జాదారులకు కొమ్ముకాస్తు, లక్షల రూపాయాలు లంచాలు తీసుకుని పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు తమ విధులను మరిచిపోయి తమ బాధ్యత కాదన్నట్టు నటిస్తున్నారు. ఫలితంగా గాజులరామారం ప్రాంతంలో అత్యంత పెద్దచెరువుగా ప్రసిద్ధి చెందిన పరికి చెరువు రానురాను భూకబ్జాదారుల అక్రమ నిర్మాణాలతో తన ఉనికిని కోల్పోతుంది. భవిష్యత్ తరాలకు చెరువులు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది. రెండు మూడు సార్లు పరికి చెరువును పరిశీలించిన హైడ్రా అధికారులు చర్యలు తీసుకోవడంలో ఎందుకు మెత్తబడ్డారనేది స్థానికుల్లో చర్చాంశనీయంగా మారింది. రాజకీయ ఒత్తిడికి తలొగ్గారా అని స్థానికులు చర్చించుకుంటున్నారు. అధికారులు పరికి చెరువు పరిరక్షణకు చర్యలు తీసుకోకపోతే ప్రజలు, యువత ఉద్యమించడానికి సిద్ధమవుతున్నారు.

వేంకటేశ్వరస్వామి

ఆలయ భూముల పరిరక్షణ ఏమైంది..?

జగద్గిరిగుట్ట సర్వే నంబర్ 348/1లోని వేంకటేశ్వరస్వామి దేవాలయం భూములను దర్జాగా కుల సంఘాలు, దేవాలయాల ముసుగులో కొందరు భూ కబ్జాదారులు కబ్జాలు చేసి నిర్మాణాలు సాగించారు. గదులు నిర్మించి అద్దెలకు ఇచ్చారు. వీటిని తక్షణమే తొలగిస్తామని జనవరి 18వ తేదీన ఇక్కడ పర్యటించిన హైడ్రా కమిషనర్ తిరిగి ఈవైపు కన్నెత్తి చూడకపోవడంపై స్థానికంగా చర్చాంశనీయంగా మారింది. కబ్జాదారులు నిత్యం నిర్మాణాలు సాగిస్తునే ఉన్నారు. రెవెన్యూ అధికారులు తమకేమి పట్టన్నట్లు వ్యవహరిస్తున్నారు. పరికి చెరువు పరిరక్షణ, జగద్గిరిగుట్ట ప్రభుత్వ భూముల పరిరక్షణ కమిటీలు మాత్రం అధికారులు భూ కబ్జాదారులపై చర్యలు తీసుకుంటారని ఎదురు చూస్తున్నారు. తీసుకోని పక్షంలో భారీ ఎత్తున ఉద్యమానికి సిద్ధం అవుతున్నారు. అధికారులు కళ్లు తెరిసి అక్రమనిర్మానాలు అడ్డుకుని ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



పరికిచెరువులో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలు

నిరాహార దీక్ష చేస్తాం



జగద్గిరిగుట్ట ప్రాంతంలోని పరికి చెరువు, వేంకటేశ్వర స్వామి దేవాలయ భూములు, ఇతర భూములను కబ్జాదారుల భారీ నుంచి ప్రభుత్వం కాపాడని పక్షంలో పెద్దఎత్తున ఉద్యమిస్తాం. అవసరమైతే నిరాహార దీక్షకు దిగుతాం. అవినీతి అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

- ఉమామహేష్, సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి

తుదిదశకు ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్ పనులు

- ఫిబ్రవరి చివరినాటికి ప్రారంభించేలా చర్యలు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో భారీగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ నేపథ్యంలో బౌరంపేటలో రూ. 220 కోట్లతో నిర్మిస్తున్న 220/132/33 కేవీ ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్ పనులు తుదిదశకు చేరాయి. సబ్‌స్టేషన్, విద్యుత్‌లైన్ల కోసం చేపట్టిన మోనోపోల్స్ నిర్మాణ పనులను ఇంధన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, టీజీట్రాన్స్‌కో సీఎండీ కృష్ణభాస్కర్, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ, టీజీట్రాన్స్‌కో జీఎండీ శ్రీనివాస్‌లతో కలిసి శనివారం పరిశీలించారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ అవసరాల నేపథ్యంలో ఫిబ్రవరి చివరి నాటికి నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ఉన్నతాధికారులను సుల్తానియా ఆదేశించారు. నర్సాపూర్ నుంచి బౌరంపేట టీజీట్రాన్స్‌కోకు అనుసంధానిత 220 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్లతో సబ్‌స్టేషన్, మోనోపోల్స్ నిర్మాణ పనులు తుదిదశకు చేరాయని ఈ నెల చివర్లో సబ్‌స్టేషన్ చార్జిచేసే దిశగా చర్యలు తీసుకుంటునట్లు తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆదేశాలతో సబ్‌స్టేషన్ పురోగతిని నిరంతరం పర్యవేక్షించడంతో పాటు ఈ నెల చివర్లో సబ్‌స్టేషన్ అందుబాటులోకి తెచ్చేదిశగా చర్యలు చేపట్టారు. సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలో ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ సామర్థ్యం పెరుగనుంది. ఓఆర్ఆర్ నుంచి సబ్‌స్టేషన్ వరకు 42 కిలో మీటర్లు ఓవర్‌హెడ్ విద్యుత్‌లైన్లు వేస్తున్నారు.



తుదిదశకు చేరుకున్న ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్



ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్ పనులను పరిశీలిస్తున్న సందీప్ కుమార్ సుల్తానియా, సీఎండీలు

తీరనున్న ఓవర్‌లోడ్ సమస్యలు...

వేసవిలో సాధారణం కంటే 25-30 శాతం విద్యుత్ డిమాండ్ అధికంగా నమోదవుతుంటుంది. మేడ్చల్, బౌరంపేట, పటాన్‌చెరు, అమీన్‌పూర్, ఆర్సీపురం, కూకట్‌పల్లి, బాచుపల్లి, నిజాంపేట్, మయూరినగర్, ప్రగతి నగర్, మియాపూర్, అశోక్‌నగర్ ప్రాంతాల్లో కొన్నేళ్లుగా విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగింది. గతేడాది భారీ విద్యుత్ డిమాండ్ పెరుగుదలతో ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ విద్యుత్‌లైన్లు, సబ్‌స్టేషన్లపై ఓవర్‌లోడ్ సమస్యలు తలెత్తాయి. గతేడాది సమ్మర్‌లో పెరిగిన డిమాండ్‌తో ఆర్సీపురం, మియాపూర్, పటాన్‌చెరు, బొల్లారం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తాయి. కొత్తగా నిర్మిస్తున్న ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్ అందుబాటులోకి వస్తే సమ్మర్‌లో విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా ఇబ్బందులుండవని ఉన్నతాధికారులు చెబుతున్నారు.



జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీజ్‌చేసిన ఇసుక లారీలు

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీలు సీజ్

జీడిమెట్ల, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ డివిజన్ పరిధిలో అక్రమంగా విక్రయిస్తున్న ఇసుక వ్యాపారాలపై ఎస్‌ఓటీ పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. తప్పుడు బిల్లులతో ఇసుకను తరలిస్తుండటంతో జీడిమెట్ల, జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ల పరిధిలోని కుత్బుల్లాపూర్ చౌరస్తా అడ్డా వద్దనుంచి ఇసుకను తరలిస్తుండగా రెండు లారీలను సీజ్‌చేసి జీడిమెట్ల పోలీసులకు అప్పగించారు. అదేవిధంగా మణికొండకు తరలించాల్సిన ఇసుకను అడ్డదారుల్లో ఎల్లమ్మబండలో ఖాళీచేస్తుండగా పోలీసులు పట్టుకుని జగద్గిరిగుట్ట పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇసుకను అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ సురేష్‌కుమార్ హెచ్చరించారు.

రెస్టారెంట్లపై ఫుడ్‌సేఫ్టీ అధికారుల దాడులు

- శాంపిళ్ల సేకరణ.. నోటీసులు జారీ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): నగరంలో పలు హోటళ్లు రెస్టారెంట్లలో శనివారం జీహెచ్‌ఎంసీ ఫుడ్‌సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మూసాపేటలోని ఎస్ఎల్‌వీ అయ్యంగార్ బేకరీ, కూకట్‌పల్లి వివేకానందనగర్‌లో అక్షయ వైభోగం సౌత్ ఇండియన్ కిచెన్, జూబ్లీహిల్స్‌లోని శ్రీసాయిరాం హాట్ చిప్స్, చిలుమాకూరు రాజేశ్వరి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, దోసా లాంజ్, బొగ్గులకుంటలోని నయనతార రెస్టారెంట్, కింగ్‌కోఠిలోని రైట్ ఛాయిస్. రామ్‌కోఠిలోని శ్రీసాయిబాలాజీ ఫ్యామిలీ దాబా, చందానగర్‌లోని అహోబిలం ఫుడ్స్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా హోటళ్లు రెస్టారెంట్లలో నిబంధనలు పాటించకుండా ఉండటంతోపాటు, అపరిశుభ్ర వాతావరణంలో గడువు తీరిన ఉత్పత్తులతో వంటకాలు చేస్తున్నట్లు గుర్తించారు. ఆయా ప్రాంతాల నుంచి శాంపిల్స్ సేకరించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు నిబంధనలు పాటించని సంస్థల నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత



బేస్‌మెంట్‌ను తొలగిస్తున్న సిబ్బంది

గాజులరామారం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాలపై కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు కొరడాఝుళిపించారు. ఆర్ఐ ఖలీం సిబ్బందితో కలసి ప్రభుత్వ సర్వే నంబర్ 342, 307లలో శ్యాంబస్తీ, అబిద్‌జాన్ బస్తీలో నాలుగు రూములను, రెండు బేస్‌మెంట్‌లను కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబ్జాలకు పాల్పడేవారిపై ప్రభుత్వ పరమైన చట్టరీత్యా చర్యలు తీసుకొంటామన్నారు. అవసరమైతే అరెస్టులు, జైలుశిక్షలు అనుభవించాల్సి వస్తుందన్నారు. కబ్జాదారులు ఎవరైనా చట్టరీత్యా శిక్షార్హులేనన్నారు.



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఏసీపీ వెంకట్‌రెడ్డి

ట్రాఫిక్ రూల్స్‌పై వాహనదారులకు అవగాహన

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కొంపెల్లి ర్యాన్ ఇంటర్‌నేషనల్ స్కూల్, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్‌పై శనివారం అవగాహన కల్పిస్తూ బైక్‌ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ అనుసింగ్‌లు పాల్గొని ట్రాఫిక్ నియమాలు, హెల్మెంట్ వినియోగం, పాదచారుల భద్రతపై ప్రజలకు వివరిస్తూ ర్యాలీ తీశారు. కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, పోలీసులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు సేవాలాల్

- ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు

నిజాంపేట్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): గిరిజన జాతుల కోసమే కాకుండా హిందూ ధర్మ పరిరక్షణ దిశగా జాతిని జాగృతం చేసిన గొప్ప సంఘసంస్కర్త సంత్‌సేవాలాల్ మహారాజ్ అని బాచుపల్లి తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హన్మంతరావు అన్నారు. శనివారం తెలుగు యూనివర్సిటీలో సేవాలాల్ మహారాజ్ జయంత్యుత్సవాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అహింస, మతసామరస్యం, దైవచింతనతో కూడిన ఆధ్యాత్మిక ధర్మప్రభోదాలను పంచిన మార్గదర్శకుడు సేవాలాల్ మహారాజ్ అని గుర్తు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న యూనివర్శిటీ విద్యాత్మక విభాగం డీన్ డాక్టర్ సారంగపాణి మాట్లాడుతూ బంజారా తెగను ఐక్యపరుస్తూ, సామాజిక, ఆర్థిక స్వావలంబన సాధించే మార్గాలను సంత్‌సేవాలాల్ చూపించారన్నారు. కార్యక్రమానికి సమన్వయ కర్తగా ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ విజయ్‌పాల్ వ్యవహరించారు.

దుండిగల్ తాండలో

దుండిగల్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): శ్రీసంత్‌సేవాల్ మహారాజ్ సామాజిక సమానత్వం, సేవాభావాలకు ప్రతీకని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ తాండ-2 గ్రామంలో జరిగిన జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జీవిత సందేశాలు, సమాజానికి మార్గదర్శకంగా ఉంటాయని అన్నిరు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్‌లు శంభీపూర్‌కృష్ణ, శంకర్‌నాయక్, జక్కుల కృష్ణయాదవ్, మహేందర్‌యాదవ్, సాయియాదవ్, నాయకులు, భక్తులు ఉన్నారు.



సేవాల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

15.950 కిలోల గంజాయి స్వాధీనం

(5వ పేజీ తరువాయి)

తెలిపిన వివరాల ప్రకారం.. కొంతమంది స్మగ్లర్లు ముఠాగా ఏర్పడి ఒడిశా నుంచి గంజాయిని గుట్టుగా సికింద్రాబాద్‌కు తరలిస్తున్నారు. అప్పటికే అక్కడ సిద్ధంగా ఉంటున్న ఉత్తరప్రదేశ్, ఢిల్లీకి చెందిన సరఫరాదారులకు సరుకును అందజేయడంతో వారు రైల్లో తరలిస్తున్నారు. ఈ క్రమంలో ఒడిశాకు చెందిన స్మగ్లర్స్ సికింద్రాబాద్ వరకు సరుకును తీసుకొచ్చి ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనోజ్, ధనుంజయకు శనివారం అందజేశారు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ వెంకటేశ్వర్లు బృందం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో నిందితులను పట్టుకున్నారు. వారి నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులను సికింద్రాబాద్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. గంజాయి స్మగ్లర్స్‌ను పట్టుకున్న ఎస్‌టీఎఫ్ టీమ్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి. కమలాసన్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ భాస్కర్ అభినందించారు.

చిక్కడపల్లిలో 8 మంది అరెస్ట్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): గంజాయి త్రాగడానికి గుమిగూడడంతోపాటు గంజాయి బేరాలు చేస్తున్న 8 మందిని శనివారం రాత్రి చిక్కడపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ బి. రాజునాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆర్టీసీక్రాస్‌రోడ్ బస్‌భవన్ ఎదురు వీధిలో రిసాలకు చెందిన మహ్మద్ సిద్దిక్‌ఖాన్(25), మహ్మద్ నాసిర్(20), మహ్మద్ సైఫ్(20), రామ్‌నగర్‌కు చెందిన మహ్మద్ షోయబ్(25), బేగంపేటకు చెందిన పీక జతిన్(21), పీక ఆర్య(19), మహ్మద్ ఫర్దీన్(21), తిరుమలగిరికి చెందిన ఎస్ విఘ్నేష్(26)లను సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ బృందంతోకలిసి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కాగా వీరిలో అయిదుగిరిని కోర్టులో ప్రవేశపెట్టామని మిగతా ముగ్గురికి నోటీసులు ఇవ్వడం జరిగిందని వివరించారు. వారివద్దనుంచి 300 గ్రాముల గంజాయి, 12270 రూపాయలు, 2 బైక్‌లు, 9 సెల్‌ఫోన్‌లు సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎవరైనా గంజాయి , డ్రగ్స్ సేవించినా, విక్రయించినా కఠినచర్యలు ఉంటాయని ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ హెచ్చరించారు.

కేపీహెచ్‌బీలో వ్యక్తి...

హైదర్‌నగర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): గంజాయి అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మహారాష్ట్రకు చెందిన సయ్యద్ సోహెల్ కేపీహెచ్‌బీలో గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్‌ఓటీ పోలీసులు దాడి చేసిపట్టుకున్నారు. అతని వద్ద నుంచి 650గ్రాముల డ్రై గంజాయి, 20ఎంఎల్ హాష్ ఆయిల్ స్వాధీనం చేసుకుని ఎస్‌ఓటీ పోలీసులు అతనిని కేపీహెచ్‌బీ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బెయిల్‌పై విడుదలై పరారీలో..

- తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు రౌడీషీటర్ల అరెస్ట్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): బెయిల్‌పై విడుదలపై పరారీలో ఉన్న ఇద్దరు రౌడీషీటర్లను సౌత్‌ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అరెస్ట్ చేశారు. చాంద్రాయణగుట్ట, మాదన్నపేట పోలీస్టేషన్‌లలో 18 చోరీ, దాడి కేసుల్లో నిందితుడిగా ఉన్న రౌడీషీటర్ హబీబ్ తల్హాబిన్ అబ్దుల్ ఖదీర్ అల్‌ఐదూర్ అలియాస్ హబీబ్ తల్హ బెయిల్‌పై విడుదలై కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. పలు పోలీస్టేషన్‌ల పరిధిలో 7 నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ అయ్యాయి. మాదన్నపేట పోలీస్టేషన్ పరిధిలో రౌడీషీటర్ కె. ఆనంద్ అగర్వాల్ అలియాస్ మహ్మద్ జోయబ్ అలియాస్ ఎలుక అలియాస్ అన్నుపై రౌడీషీటర్ భక్తియాస్ ఖురేషీ హత్యకేసుతోపాటు ఎన్‌డీపీఎస్, ఆర్మ్‌యాక్ట్ వంటి 11 కేసులున్నాయి. గంజాయి కేసులో 2024 ఆగస్టులో ఇతడిని పోలీసులు అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చినప్పటి నుంచి తప్పించుకు తిరుగుతున్నాడు. ఇతడిపై 2 నాన్‌బెయిలబుల్ వారెంట్లు ఉన్నాయి. వీరిద్దరూ మాదన్నపేటలో ఉన్నట్లు సమాచారం అందుకున్న సౌత్‌ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి 2.30 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం ఇద్దరినీ ఆయా పోలీస్‌స్టేషన్‌లకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ ఏడీసీపీ అందె శ్రీనివాసరావు తెలిపారు.

ఫోన్ హ్యాక్.. స్క్రీన్ బ్లాక్ చేసి

రూ.1.43 లక్షలు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కస్టమర్ కేర్ నంబర్ కోసం ఇంటర్నెట్‌లో వెతికిన బాధితుడు.. సైబర్ నేరగాళ్ల వలకు చిక్కాడు. అతడిని మాటలతో మాయచేసిన క్రిమినల్స్ మోసపూరిత లింక్‌లు పంపి ఫోన్ హ్యాక్ చేసి రూ. 1.43 లక్షలు కొట్టేశారు. మోసపోయినట్లు ఆలస్యంగా గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. నగరానికి చెందిన బాధితుడి బ్యాంక్ ఖాతా నుంచి రూ. 399 డెబిట్ అయినట్లు మెస్సేజ్ వచ్చింది. ఆ మెసేజ్‌లు చూస్తే 'కుకు ఎఫ్ఎమ్' సబ్‌స్క్రైబ్ నిమిత్తం డెబిట్ అయినట్లు తెలిసింది. దాంతో ఎలాగైనా డబ్బులు డెబిట్ కాకుండా ఆపేయాలని, 'కుకు ఎఫ్ఎమ్' కస్టమర్ కేర్ కోసం ఆన్‌లైన్‌లో వెతికాడు. అప్పుడు అతడికి ఒక నంబర్ కనిపించింది. వారికి ఫోన్ చేసి తన సబ్‌స్క్రైబ్‌ను తొలగించాలని కోరాడు. అందుకు అవతలి వ్యక్తి స్పందిస్తూ.. ఏ బ్యాంక్ నుంచి డబ్బులు డెబిట్ అవుతున్నాయో ఖాతా వివరాలు ఇవ్వండి అని చెప్పాడు. దాంతో బాధితుడు అతడు చెప్పినట్లు చేశాడు. ఆ తర్వాత ఒక లింక్‌ను పంపి ఓపెన్ చేసి, మీ ఖాతా నుంచి రూ.1 ట్రాన్స్‌ఫర్ చేయండి ఆ తర్వాత మేము లావాదేవీలు అన్ని ఆపేస్తామని హామీ ఇచ్చాడు. అందుకు సంబంధించిన ప్రాసెస్ అంతా వీడియోకాల్ చేసి చూపించాడు. బాధితుడు వారు చెప్పినట్లు చేశారు. తన ఖాతా నుంచి రూ. 1 డెబిట్ అయిన వెంటనే బాధితుడి ఫోన్ స్క్రీన్ బ్లాక్ అయింది. ఫోన్ ఆన్‌లోనే ఉండడంతో బాధితుడు తన స్క్రీన్ బ్లాక్ అయిన విషయాన్ని చెప్పగా.. కంగారు పడొద్దు. కొద్దిసేపు అలాగే అవుతుంది. కాసేపట్లో ప్రాసెస్ అయిపోతుందని నమ్మించాడు. ఆ తర్వాత ఫోన్‌లో ఎవరూ స్పందించలేదు. బాధితుడు అయోమయానికి గురయ్యాడు. సుమారు 40 నిమిషాల తర్వాత తిరిగి ఫోన్ స్క్రీన్ ఆన్ అయింది. ఆ తర్వాత వెంటవెంటనే బ్యాంకు మెసేజ్‌లు రావడాన్ని గుర్తించి చెక్ చేయగా.. తన ఖాతా నుంచి మొత్తం రూ. 1,43,212 డెబిట్ అయినట్లు తేలింది. దాంతో హుటాహుటిన బాధితుడు బ్యాంక్‌కు వెళ్లి జరిగిన విషయం చెప్పగా.. మీరు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కడంతో వారు మీ ఖాతాలో డబ్బులు దోచేశారని చెప్పారు. బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.